HICON SERIES

CLASS 5 TELUGU

# జన్మభూమి

## LESSON 1






CLICK HERE TO ACTIVATE

LESSON 1



# 1 జన్మభూమి

- రాయప్రోలు సుబ్బారావు



ఏ దేశమేగినా, ఎందు కాలిడిన
ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనిన
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము.

ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగ బలమో
జనియించినాడవీ స్వర్గ ఖండమున
ఏ మంచి పూవులన్ ప్రేమించినావో
నిను మోచె నీ తల్లి కనక గర్భమున

లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేరురా మనవంటి పౌరులింకెందు
సూర్యుని వెలుతురుల్ సోకునందాక
ఓడల జెండాలు ఆడునందాక

అందాక గల ఈ అనంత భూతలిని
మన భూమి వంటి చల్లని తల్లి లేదు
పాడరా నీ తెల్గు బాలగీతములు
పాడరా నీ వీర భావ భారతము

## సారాంశం

ఓ భారతీయుడా, ఏ దేశానికి వెళ్ళినా, ఎక్కడ ఉన్నా, ఎంతటి గొప్ప పదవిలో ఉన్నా, ఎవ్వరేమనుకున్నా, భరతమాతను నోరారా కీర్తించు, భరతజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పు.

ఎన్నో జన్మల పుణ్యఫలం వల్ల, ఏదో శక్తి ప్రేరణ వల్ల, ఈ పవిత్ర భారతభూమిలో పుట్టావు. ఏ మంచి పూలతో పూజ చేశావో కానీ, నీ తల్లి కడుపులోనుండి ఈ బంగారు భూమిలోకి అడుగు పెట్టావు.

భారతదేశం వంటి దేశం ప్రపంచంలో ఇంకెక్కడా లేదు. భారతీయుల వంటి వారు వేరే దేశాల్లో లేరు. సూర్యకాంతి వ్యాపించినంత మేర, ఓడల జెండాలు రెపరెపలాడినంత వరకు, మన దేశానికి సాటియైన దేశం ఇంకొకటి లేదు. మన దేశం వంటి శాంతిని కోరే దేశం ప్రపంచంలో మరొకటి లేదు.

బాలబాలికల్లారా ! తెలుగుజాతి వైభవాన్ని, భారతాంబ ఘనతను గేయాలు, పాటలు, పద్యాల రూపంలో గొంతెత్తి పాడండి.



# అభ్యాసం

## I. అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఏగు | = | వెళ్ళు, పోవు | కనకం | = | బంగారం |
| పీఠం | = | ఆసనం, గద్దె | గర్భం | = | కడుపు |
| యోగం | = | అదృష్టం, కూర్పు | భూతలం | = | భూభాగం |
| జనియించు | = | పుట్టు | అనంత | = | అంతులేని, విశాలమైన |
| ఖండం | = | భూభాగం | | | |

## II. పదజాలం

**(అ) క్రింది వాక్యాలలోని గీత గీసిన పదాలకు అర్థాలను గుర్తించండి.**

1. వారందరూ అడవిలోకి <u>ఏగారు</u>. ( )

   ఎ) వచ్చారు బి) చూశారు సి) వెళ్ళారు డి) పోతారు

2. మా అక్కయ్యకు నిన్న సాయంత్రం బుజ్జి పాపాయి <u>జనియించింది</u>. ( )

   ఎ) పుట్టింది బి) చూసింది సి) వచ్చింది డి) చేసింది

3. రాజుగారు <u>కనకపు</u> సింహాసనంపై ఆసీనులైనారు. ( )

   ఎ) వెండి బి) బంగారు సి) రాగి డి) చెక్క

4. ఈ అనంత <u>భూతలి</u>పై సమస్త ప్రాణికోటి జీవిస్తున్నది. ( )

   ఎ) స్వర్గం బి) పాతాళం సి) భూమి డి) నరకం

**(ఆ) ఈ క్రింది గళ్ళలో పాఠంలోని కొన్ని పదాలు ఉన్నాయి. వాటిని వెతకండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అ | నం | త | వ | భా |
| భూ | మి | భా | ర | తి |
| త | గీ | త | ము | మ |
| లి | ము | పౌ | రు | న |
| యో | గ | బ | ల | ము |
| మం | చి | పూ | వు | లు |

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

(ఇ) బహువచనాలు రాయండి.

1. జెండా – ______________ 3. దేశము – ______________

2. పౌరుడు – ______________ 4. ఓడ – ______________

(ఈ) వ్యతిరేక పదాలు రాయండి.

1. గౌరవము × ______________ 4. వెలుతురు × ______________

2. పుణ్యము × ______________ 5. అనంతం × ______________

3. ప్రేమించు × ______________

(ఉ) ఈ క్రింది మాటల ఆధారంగా పదాలను రాయండి.

ఉదా : సూర్యుడు □ □ క □ □

ప్ర భా క రు డు

1. జెండా □ □ క □ ______________

2. బంగారం క □ □ ______________

3. ఒక పువ్వు క □ □ □ □ ______________

4. ఓడ □ క ______________

(ఊ) గేయంలోని సంయుక్తాక్షర పదాలను గుర్తించి రాయండి.

ఉదా :– పూర్వ

1. ______________ 4. ______________

2. ______________ 5. ______________

3. ______________ 6. ______________

## III. ప్రశ్నావళి

(అ) ఈ క్రింది ప్రశ్నలకు రెండు లేక మూడు వాక్యాలలో జవాబులు రాయండి.

1. ఎవరిని నోరారా పొగడాలి ?

2. స్వర్గం వంటి భారతభూమిలో పుట్టడానికి కారణం ఏమిటి ?

3. భారతదేశం గొప్పతనం ఎలాంటిది ?

4. మీ ప్రాంతంలో పుట్టి, విదేశాల్లో కీర్తి పొందిన ఒకరు లేదా ఇద్దరి గురించి రాయండి.

**(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఆరు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. “జన్మభూమి” గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.
2. భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన కొందరు మహనీయుల పేర్లు రాసి, వారి గురించి రెండు వాక్యాలు రాయండి.

## IV. వ్యాకరణం

### భాషాభాగాలు

**నామవాచకం** :- పేర్లను తెలిపే మాటలను నామవాచకాలు అంటారు. ఉదా : రాముడు, సీత.

**సర్వనామం** :- పేర్లకు బదులుగా వాడే పదాలను సర్వనామాలు అంటారు. ఉదా : అతడు, ఆమె.

**విశేషణం** :- నామవాచక, సర్వనామాల యొక్క గుణాలను తెలిపే పదాలను విశేషణాలు అంటారు. ఉదా : గొప్ప, పవిత్ర.

**క్రియ** :- పనిని గూర్చి తెలిపే పదాలను క్రియలు అంటారు. ఉదా : పొగడు, ఎక్కు.

**(అ) పాఠ్యభాగం ఆధారంగా ఈ క్రింది పట్టికను పూరించండి.**

| నామవాచకం | సర్వనామం | విశేషణం | క్రియ |
|---|---|---|---|
| భారతి | నేను | పుణ్య | జనియించు |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |

## V. ప్రాజెక్టు పని



ఏదైనా ఒక దేశభక్తి గేయాన్ని సేకరించి చార్టుపై రాసి ప్రదర్శించండి. రాగ భావ యుక్తంగా పాడండి.